


## మెడికల్ కళాశాల భూములకోసం రైతులతో సమావేశం

**కొడంగల్, జూన్ 26, ప్రభాతవార్త :** కొడంగల్ మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామంలో ఉన్న సర్వే నంబర్ 19కి సంబంధించి ఆసైన్డ్ భూములను రైతుల నుండి సేకరించేందుకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్‌రావులు రైతులతో మాట్లాడారు. మెడికల్, నర్సింగ్ కళాశాలకు సంబంధించి మొత్తం 20 ఎకరాల స్థలం అవసరం ఉంటుందన్నారు.

భూములకు సంబంధించిన 45మంది రైతులు సమావేశంలో మాట్లాడారు భూమి తీసుకున్న ప్రతి కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం భూమికి సంబంధించి ఎకరాకు 10 లక్షల నగదును చెక్కురూపంలో ఇవ్వడం జరుగుతుందని వివరిం చారు. రైతుల్లో పూర్తిగా భూమి లేనివారు దాదాపు 6మంది ఉన్నారని వారికి ఏక్కడైన భూమి ఇచ్చే ఆవకాశం కల్పించాలని అధికారులను రైతులు కోరారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉద్యోగం, డబ్బులు మాత్రమే ఇచ్చే ఆవకాశం ఉందని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్ధార్ విజయ్‌కుమార్, డిటీ నర్సిములు, ఆర్ఐ శ్రుతి తదితరులు పాల్గోన్నారు.

## ఈటల ప్రమాణ స్వీకారం..ఎంపిపి సన్మానం



**ఘట్‌కేసర్, జూన్ 26, ప్రభాతవార్త:** మల్కాజ్‌గిరి ఎంపీగా ప్రమాణ స్వీకారం చేసిన ఈటల రాజేందర్‌ను ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి కలిశారు. లోక్‌సభలో ఎంపీగా ఈటల ప్రమాణ స్వీకారం చేయగా దిల్లీలో ఎంపిపి సుదర్శన్‌రెడ్డి ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేశారు. ఈటల రాజేందర్ ఎంపీగా గెలుపొందడంతో మల్కాజ్‌గిరి పార్లమెం ట్ నియోజకవర్గ ప్రజలు అభివృద్ధిపై ఎన్నో ఆశలు పెట్టుకొని ఆయనకు ఓట్లు వేశారని పేర్కొన్నారు. గతంలో మల్కా జ్‌గిరి ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని ఈటల నాయకత్వంలో కేంద్రం నుంచి నిధులు విడుదల చేయించి అవసరమైన చోట్ల అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతారని ఎంపిపి ఆశాభావం వ్యక్తం చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

### ప్రతి ఒక్కరికీ ఐరన్ అండ్ పోలిక్ యాసిడ్
## టాబ్లెట్‌ను వేయాలి : కలెక్టర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** జిల్లాలో రక్తహీనతను సమూలంగా తీసివేయుటకు ప్రతి ఒక్కరికి ఐరన్ అండ్ పోలిక్ యాసిడ్ టాబ్లెట్‌ను వేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ చాంబర్ నందు జిల్లా ఆరోగ్య విద్యాశాఖ అధికారి, సంక్షేమ శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... జిల్లాలో 75శాతం మంది పిల్లలు రక్తహీనతతో బాధపడుతున్నారని, జిల్లాలో 1062 స్కూల్స్‌లో 11-19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు అందరికి అన్ని శాఖల సమన్వయంతో ఐరన్ అండ్ పోలిక్ యాసిడ్ టాబ్లెట్స్ ప్రతి గురువారం వేయాలని ప్రతి స్కూల్‌లో రిజిస్టర్‌లో పేర్లు రాసి ఉదయం బ్రేక్ ఫాస్ట్ అయిన తర్వాత ఈ ట్యాబ్ లెట్స్‌ను వేయాలని వైద్య ఆరోగ్య శాఖ నుండి ఏఎన్ఎంలు ఆశావర్కర్ల సిబ్బందిని ఏర్పాటు చేసి పిహెచ్‌సి అధికారి మానిటర్ చేస్తూ ప్రతి స్కూల్‌కు వెళ్లి ట్యాబ్ లెట్స్‌ను వేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. 5-11 పిల్లలకు 45ఎంజి, 11-19 వయస్సు వారికి 60 ఎంజి ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. ప్రతి స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ రిజిస్టర్‌లో పేర్లు రాసి ముందు రోజు రాని వారికి మరుసటిరోజు వేయాలని ఎస్సీ, ఎస్‌టి, మైనార్టీ ఇంటర్మీడియట్ అధికారుల సమన్వయంతో పని చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పల్వన్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకా దేవి, ఎస్సీ వెల్ఫేర్ మల్లేశం, డివైఎస్ఓ హనుమం తు రావు, తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు వ్యసనాలకు దూరంగా ఉండాలి : డిఎస్పీ



యువతను ఉద్దేశించి మాట్లాడుతున్న డిఎస్పీ

**తాండూరు, జూన్ 26, ప్రభాతవార్త :** యువత మత్తు వ్యసనాలకు దూరంగా ఉండాలని తాండూరు డిఎస్పీ బాలకృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం తాండూరు సబ్ డివిజన్ పోలీసు శాఖ ఆద్వర్యంలో మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తాండూరు డిఎస్పీ బాలకృష్ణారెడ్డి ఆద్వర్యంలో పట్టణ, రూరల్ సీఐలు సంతోష్‌కుమార్, అశోక్‌కుమార్‌లతో కలిసి పట్టణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వివిద కళాశాలల విద్యార్థులతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిఎస్పీ మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవంపై అవగాహన కల్పించారు. యువత మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్, గంజాయి వంటి మత్తుకు బానిసలై జీవితాలను చిత్తు చేసుకోవద్దని తెలిపారు. చెడు వ్యసనాలకు బానిసలుగా మారితే ఎన్నో అనర్థాలుకు దారితీస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వివిద కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పార్కింగ్‌లో కత్తితో బెదిరించి కారుతో ఉండాయించిన యువకుడు

**శంషాబాద్, జూన్ 26, (ప్రభాతవార్త)** శంషాబాద్ ఎయిర్‌పోర్టు లోని పార్కింగ్ ఏరియాలో అగాంతకుడు హంగామా సృష్టించాడు. బుధవా రం పార్కింగ్ ఏరియాలో హల్చల్ చేస్తూ ఓ మహిళకు కత్తితో బెదిరించి అమె కారును లాక్కుని ఊడాయించాడు. దీంతో ఆందోళనకు గురైన యువతి శంషాబాద్ ఆర్జి అయ్యే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు ఆ యవకుడిని అరెస్ట్ చేయడంతో పాటు కత్తిని కారును స్వాధీనం చేసుకున్నారు.

## భూమి పాస్‌బుక్‌లు ఇవ్వడం లేదని యువకుడి ఆత్మహత్యాయత్నం

**శంషాబాద్, జూన్ 26, (ప్రభాతవార్త)** తమ వ్యవసాయ పొలానికి పాస్‌బుక్‌లు ఇవ్వడం లేదని పేర్కొంటూ ఓ యువకుడు ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేశాడు. శంషాబాద్‌లో తీవ్ర కలకలం రేపిన ఈ సంఘటన బుధవారం ఉదయం జరిగింది. శంషాబాద్ మండలం రెవెన్యూ కార్యాలయం ముందు జరిగిన ఈ సంఘటతో తీవ్ర కలకలం చెలరేగింది. మండంలోని ఘాన్సీమియా గూడ గ్రామానికి చెందిన చెన్నకేసి సూరిబాబు ప్రభుత్వ అధికారుల చర్యలకు నిరసనగా ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేశాడు. చెన్నకేసి కమలమ్మ లక్ష్మయ్యఅనే దంపతులకు ఘాన్సీమియా గూడ గ్రామంలోని సర్వేనెంబర్ నాలుగులో 8 ఎకరాల వ్యవసాయ పొలం ఉంది. గతంలో వీరికి ప్రభుత్వ పరంగా పాస్‌బుక్‌లు అందజేశారు. గత కొంత కాలంగా వీరికి తిరిగి పాసుబుక్‌లు ఇవ్వకపోగా రెవెన్యూ రికార్డులలో కూడా వీరి పేర్లను చేర్చడం లేదు. ఈ విషయమై తాము అనేక సార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని వారు వాపోయారు. బడా బాబులకు తొత్తులుగా మారిన అధికారులు తమకు అన్యాయం చేస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన వారు బుధవారం రెవెన్యూ కార్యాలయం వద్దకు వచ్చి ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న పోలీసులు అప్పటికే అక్కడికి వచ్చా రు. పోలీసుల మందే సూరిబాబు ఒంటిపై పెట్రోల్ పోసు కుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీంతో వెంటనే అప్రమత్తమైన వారు ఆ యువకు డిని అదుపులోకి తీసుకుని నచ్చజెప్పారు. ఈ సంఘటనతో శం షాబాద్‌లో తీవ్ర కలకలం చెలరేగింది.

# బోడుప్పల్ మేయర్‌పై 29న అవిశ్వాసం

### విప్ జారీ చేస్తున్నాం : బిఆర్ఎస్ అధ్యక్షుడు సంజీవరెడ్డి
### ప్రజా సమస్యలు గాలికి, ఏం జరుగుతుందోనని ప్రజల్లో ఆసక్తి

**బోడుప్పల్, జూన్ 26 (ప్రభాతవార్త):** బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధిలో రాజకీయ అనిశ్చితితో అభివృద్ధి కుంటుపడింది. మేయర్, డిప్యూటీ మేయర్ పీఠం దక్కించుకోవడానికి ఇరు వర్గాల వారు ఎత్తుకు పైఎత్తులు వేస్తూ కాలం గడుపుతుండటంతో బోడుప్పల్ సమస్యల వలయమైంది. బిఆర్ఎస్‌కు చెందిన ప్రస్తుత మేయర్ సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మిరవిగౌడ్‌లను పదవుల నుండి తొలగించాలని కాంగ్రెస్ కార్పొరేటర్లు, వారికి మద్దతుగా మెజారిటీ బిఆర్ఎస్ కార్పొరేటర్లు ప్రయత్నిస్తున్నారు. 28 డివిజన్లు ఉన్న బోడుప్పల్ నగర పాలక సంస్థలో జనవరి 2020 సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో బిఆర్ఎస్ నుండి 15 మంది, కాంగ్రెస్ నుండి ఆరుగురు, బిజెపి నుండి ఇద్దరు, ఐదుగురు ఇండిపెండెంట్లు గెలుపొందారు. ఇండిపెండెంట్లు అందరూ అధికార బిఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వడంతో 20 మంది కార్పొరేటర్ల బలంతో బిఆర్ఎస్ తరపున సామల బుచ్చిరెడ్డి మేయర్‌గా, కొత్త లక్ష్మిరవిగౌడ్ డిప్యూటీ మేయర్‌గా ఎన్నికయ్యారు. నాలుగు సంవత్సరాల కాలం పాటు సజావుగా సాగిన పాలన గత సంవత్స రం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంతో బోడుప్పల్‌లో అధికార మార్పిడి కోసం ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. కాంగ్రెస్ కార్పొరేటర్లతోపాటు మెజారిటీ బిఆర్ఎస్ కార్పొరేటర్లు, కొందరు ఇండిపెండెంట్లు మేయర్, డిప్యూటీ మేయర్లకు వ్యతిరేకంగా గత మే నెల 17వ తేదీన అవిశ్వాసం నోటీసు కలెక్టర్‌కు అందజేశారు. జూన్ 6వ తేదీన అవిశ్వాసంపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తూ కలెక్టర్ నోటీసులు జారీ చేశారు. అయితే అవిశ్వాసం నోటీసుపై మేయర్, డిప్యూటీ మేయర్లు హైకోర్టును ఆశ్రయించడంతో ప్రత్యేక సమావేశంపై కోర్టు స్టే విధించింది. జూన్ 6వ తేదీన జరు గాల్సిన ప్రత్యేక సమావేశం వాయిదా పడింది. జూన్ 12వ తేదీన, ఆ తర్వాత పలుమార్లు జరిగిన వాదనలతో కోర్టు స్టే తొలగించడంతో తిరిగి జూన్ 29వ తేదీనాడు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తూ కలెక్టర్ నోటీసులు జారీ చేశారు. గత ఆరు నెలల నుండి మేయర్, డిప్యూటీ మేయ ర్‌ను తొలగించడానికి జరుగుతున్న ప్రయత్నాలతోనే కాలం గడుస్తుంది. ప్రజా సమస్యలను గాలికొదిలేసిన కార్పొరేటర్లు ప్రత్యేక మీటింగులు, క్యాంపుల నిర్వహణతోనే కాలం గడుపుతున్నారు.

### బిఆర్ఎస్ విప్ జారీ : మంద సంజీవరెడ్డి

మేయర్ సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మిరవిగౌడ్‌లకు మద్దతుగా బిఆర్ఎస్ నుండి గెలిచిన కార్పొరేటర్లు అవిశ్వాస తీర్మాణానికి వ్యతిరేకంగా ఓటు వేయాలని బిఆర్ఎస్ పార్టీ తరపున విప్ జారీ చేస్తున్నట్లు బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి తెలిపారు. విప్ ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. బుధవారం నుండి బిఆర్ఎస్ కార్పొరేటర్లందరికి విప్ జారీ చేస్తామని, అనంతరం జిల్లా అధికారులకు తెలియజేస్తామని తెలిపారు.

### మేయర్‌తోపాటు ఐదురురే!..

మేయర్ సామల బుచ్చిరెడ్డితోపాటు డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మిరవిగౌడ్, కాటపల్లి లతా రాంచంద్రారెడ్డి, కొత్త శ్రీవిద్యా చక్రపాణిగౌడ్, ఇండిపెండెంట్ కార్పొరేటర్ బందారం అంజలి శ్రీధర్‌గౌడ్‌లు మాత్రమే ఉన్నారు. బిఆర్ఎస్ నుండి గెలిచిన 11మంది కార్పొరేటర్లు కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నారు. దీంతో 29వ తేదీన జరిగే ప్రత్యేక సమావేశంలో అవిశ్వాసం నెగ్గడం లాంచనమే అంటున్నారు. అయితే అవిశ్వాసం సజావుగా సాగుతుందా?. లేక ఏదైనా అటంకం ఏర్ప డుతుందా?. బిఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ఏదైనా చేస్తారా?. అని బోడుప్పల్ ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# ప్రజలకు చేరువగా జడ్పీ సేవలు

### రాష్ట్రంలోనే తొలి నూతన జడ్పీ భవనం
### అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్



జడ్పీ భవనాన్ని ప్రారంభిస్తున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** జిల్లా ప్రజలకు జడ్పీ సేవలు మరింత చేరువ కానున్నాయని, తెలంగాణ రాష్ట్రంలోనే తొలి నూతన జడ్పీ భవనాన్ని ప్రారంభించడం ఎంతో అనందదాయకమని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో రూ.5.15 కోట్లతో నిర్మించిన జిల్లా పరిషత్ భవనాన్ని స్పీకర్ ప్రారంభించగా, జడ్పీ చైర్మన్ చాంబర్‌ను జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జడ్పీ కార్యాలయ భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేసినప్పటికీ ఎలాంటి ప్రత్యేక నిధులు వెచ్చించలేరని, కేవలం జడ్పీ నిధులతోనే జడ్పీ చైర్‌పర్సన్ సునితారెడ్డి ధృడ సంకల్పంతో నిర్మించడం అభినంధనీయమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి అసంపూర్తిగా ఉన్న పనులకు గాను మరిన్ని నిధులు వెచ్చించి 6 నెలల్లో అత్యాధునిక హంగులతో జడ్పీ భవనాన్ని తీర్చి దిద్దుతామని అన్నారు. వికారాబాద్ జిల్లా అభివృద్ధిలో వెనుకబడి ఉందని, త్వరలోనే అత్యధిక నిధులు జిల్లాకు కెటాయించి ఎవరూ ఊహించని రీతిలో జిల్లాను అభివృద్ధి పరుస్తామని అన్నారు. జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి 3 సార్లు జడ్పీ చైర్మన్ పదవి చేపట్టి పార్టీలకతీతంగా జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేశారని గుర్తు చేశారు. గడిచిన పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికీ తమ దృష్టిలో గెలిచినట్లే భావిస్తామని తెలిపారు. ప్రజల మనిషిగా పేరొందిన సునీతమ్మకు మంచి పదవి వచ్చేలా తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జడ్పీ చైర్‌పర్సన్ పి.సునీతారెడ్డి మాట్లాడు తూ, రాష్ట్రంలోనే మొదటి సారిగా జిల్లా పరిషత్ భవనం నిర్మించుకోవడం సంతోష దాయకమని, భవన నిర్మాణం లో తోడ్పాటనందించిన జిల్లా అధికార యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా 3 కోట్ల నిధులు కలెక్టర్ చొరవ చూపి మంజూరి ఇస్తే పూర్తి స్థాయిలో భవన నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు. భవన నిర్మాణ విషయంలో గతంలో ఉన్న ఎమ్మెల్యే తీవ్ర ఇబ్బందులు పెట్టిన, కేవలం జడ్పీ నిధులతోనే భవనాన్ని నిర్మించామని స్పష్టం చేశారు. తమ పదవీ కాలం దగ్గర పడుతున్న తరుణంలో జడ్పీటీసీల కు సంబంధించిన పనుల బిల్లులు త్వరిత గతిన విడుదల చేయాలని కలెక్టర్‌ను కోరారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ మాట్లాడుతూ, జిల్లా పరిషత్ భవన నిర్మాణం వల్ల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో ఉండే 14 మంది ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు ధృవీకరణ పత్రాలు అందజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం 14 మంది ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు ధృవీకరణ పత్రాలు సభాపతి చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మనోహర్‌రెడ్డి, కాలె యాదయ్య, వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుర్లపల్లి మంజుల, జడ్పీ సీఈఓ సుదీర్, జడ్పీటీసీ లు శ్రీనివాస్‌రెడ్డి, ధారాసింగ్, సంతోష, ఎంపీపీ లు కరుణ, అనసూయ, శ్రీనివాస్‌రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కమిషనర్ జ్యోతిబుద్ధప్రకాశ్‌ను కలిసిన యూనియన్ నాయకులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 26, ప్రభాతవార్త** తెలంగాణ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్సు నూతన కమిషనర్ జ్యోతిబుద్ధప్రకాశ్(ఐఏఎస్)ను తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్సు యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు, సంఘం నాయకులు మర్యాదపూర్వకంగ కలిశారు. బుధవారం ఈ సందర్భంగ సర్వే లాండ్ శాఖకు సంబంధించి సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నట్లు నాయకులు తెలిపారు. ఉద్యోగుల సమస్యలపట్ల సానుకూలంగ స్పందించారని ఆ యూనియన్ నాయకులు వివరించారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తానని ఆయన హామీ ఇవ్వటం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. కమిషనర్‌ను కలిసిన వారిలో రాష్ట్ర అధ్యక్షులు ఎస్.నరహరిరావు, ప్రధాన కార్యదర్శి ఎం.రాంచందర్, కోశాధికారి వి.శ్రీరామ్, నాయకులు ఆర్.కేశవులు, ఎం.నాగేందర్, ఎ.వినేశ్‌లు ఉన్నారు. ఒకనైనా పెండింగ్‌లో ఉన్న సమస్యలు ఈ కమి షనర్ ద్వారా పరిష్కారం అవుతాయన్న ఆశాభావాన్ని సంఘం యూనియన్ నాయకులు వ్యక్తం చేశారు.

## జిల్లా ఇంటర్ అధికారి కార్యాలయం వద్ద ఎస్ఎఫ్ఐ విద్యార్థుల ధర్నా




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 26, ప్రభాతవార్త**

ఇంటర్మీడియట్ విద్యా సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా ఎస్ఎఫ్ఐ నాయకులు ధర్నా చేశారు. బుధవారం మేడ్చల్ జిల్లా ఇంటర్ అధికారి (బోర్డు) కార్యాలయం వద్ద ఎస్ఎఫ్ఐ నాయకులు ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. ఈ సందర్భంగ జిల్లా ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులు కార్తీక్, రాథోడ్ సంతోష్‌లు మాట్లాడు తూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించి ఉచిత పాఠ్యపుస్తకాలు అందజేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలలో ఫీజులను నియంత్రించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకుంటే జిల్లా వ్యాప్తంగ ధర్నాలు, ఉద్యమం చేస్తామని అన్నారు. ఆ తరువాత జిల్లా ఇంటర్ అధికారి కిషన్‌కు ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అరుణ్, జిల్లా సహాయ కార్యదర్శి అవినాశ్, కమిటీ సభ్యులు శ్యామ్‌రావు, రఘు, నాయకులు అజయ్, మిట్టు, సుబ్బు, నిఖిల్, నితీష్, శివ, చందు, దినేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సోమారం గంగస్థాన్ వెంచర్‌లో భూ మాయ

### అసైన్ భూమి స్వాహా అయినట్లు ఆరోపనలు
### ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతున్న ప్రజలు

**మేడ్చల్, జూన్ 26. ప్రభాతవార్త :** మేడ్చల్ రెవెన్యూ కార్యాలయ సిబ్బంది పేరుతో రూ. 2 లక్షలు వసూలు చేసి మరో పెద్ద మొత్తంలో వెంచర్ నిర్వహకులను డిమాండ్ చేసిన వ్యక్తిపై మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేశారు. మేడ్చల్‌లో తీవ్ర దుమారం రేపిన ఈ సంఘటన పలు అనుమానాలకు తావిస్తున్నది. వెంచర్‌లో ఉన్న లొసుగుల కారణంగా డబ్బులు డిమాండ్ చేశారా లేదా అధికారులే ఈ వసూళ్లకు తెరలేపారా అనే విషయం సస్పెన్స్‌గా మారింది. వివరాల ప్రకారం మేడ్చల్ మండలంలోని సోమారం గ్రామ పరిధిలో ఏర్పాటు చేసిన గంగస్థాన్ వెంచర్ లే అవుట్‌లో ఆక్రమిత ప్రభుత్వ భూమి ఉందని, అందుకు గాను రూ 3 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పూడూర్ గ్రామానికి చెందిన మహేందర్‌రెడ్డి డిమాండ్ చేసిన వాయిస్ రికార్డింగ్ లీక్ అవ్వడంతో సదరు వ్యక్తిపై తహసీల్దార్ ఫిర్యాదు మేరకు మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసి అతనిని రిమాండ్‌కు తరించారు. కాగా గంగస్థాన్ వెంచర్ విషయంలో రూ 3 కోట్లు డిమాండ్ చేస్తూ ఓ ప్రైవేట్ వ్యక్తి నిర్వహకులను అడగటం పట్ల పలు అనుమానాలను రేకెత్తిస్తున్నాయి. గ్రామంలో సుమారు 60 ఎకరాల స్థలంలో ఈ వెంచర్‌ను ఏర్పాటు చేయగా అందులో అసైన్ భూమి ఏడు ఎకరాలు ఉండగా మరో 14 ఎలకాల స్థలంలో ఓ కుంట ఉండేదని గ్రామానికి చెందిన పలువురు పలు పర్యాయాలు రెవెన్యూ అధికారులు ఫిర్యాదు కూడ చేశారు. వెంచర్ ఏర్పాటు చేసే సమయంలో అటు అధికారులు, ఇటు గ్రామానికి చెందిన ప్రజా ప్రతినిధులు ఎక్కువ మొత్తంలో డబ్బులు దండుకుని ఇష్టారాజ్యంగా వెంచర్ ఏర్పాటుకు సహకారం అందించారనే ఆరోపనలు కూడ అప్పట్లో వ్యక్తమయ్యాయి. కాని అటు అధికారులు గాని ఇటు గ్రామ, మండల స్థాయి ప్రజా ప్రతినిధులు గాని స్పందించకపోగా లోప భూయిష్టంగా వ్యవహరించారనే విమర్శలు కూడ ఉన్నాయి. అసైన్ భూమితో పాటు అందులో ఉన్న కుంటను కాపాడాల్సిన అధికారులు మామూళ్లకు అశపడి ప్రభుత్వ ఆధాయానికి గండికొట్టడమే కాకుండా అసైన్ భూములను వెంచర్ యాజమాన్యానికి దారాదత్తం చేసినట్లు ఆరోపనలు ఉన్నాయి. ఇంతవరకు భాగానే ఉన్నా వెంచర్ చేసిన మొదట్లో డబ్బులు తీసుకున్న అధికార గణం బదిలీ అయిన తర్వాత కూడ వారి స్థానంలో వచ్చిన కొత్త వారు కూడ అందినకాడికి దోచుకున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ అధికారులతో సన్నిహితంగా ఉండే మహేందర్‌రెడ్డి అనే వ్యక్తి ఆ వెంచర్ విషయంలో పెద్దలకు డబ్బులు ఇవ్వాలంటూ ఏకంగా రూ 3 కోట్లు డిమాండ్ చేసిన ఆడియో లీక్ విషయం ఆశ్చర్యం రేకెత్తిస్తుంది. ఆడియో లీకులో వెంచర్‌కు సంబంధించిన వ్యక్తి రూ 3 కోట్లకు బదులు తాము రూ. 1.50 కోటి ఇస్తామని చెప్పడం హట్ టాపిక్‌గా మారింది. వెంచర్ ప్రారంభమై మూడు ఏండు కావస్తున్నా ఇప్పటికీ కోటిన్నర రూపాయలు వెంచర్ వారు ప్రైవేట్ వ్యక్తికే ఇస్తామని ఒప్పుకుంటున్నారంటే వెంచర్ ఏర్పాటు ప్రారంభ సమయంలో అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఎంత ముట్టజేప్పారోనని పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇంత డబ్బు ఇస్తామనే సంభాషణ విషయం మండలంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఉన్నతాధికారులు స్పందించి అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూమిని గుర్తించి, తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. అదే విదంగా వెంచర్ ఏర్పాటులో అక్రమాలకు పాల్పడ్డ ప్రభుత్వ అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులపై కూడ చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## రెవెన్యూ అధికారుల పేరు చెప్పి డబ్బులు వసూలు చేసిన వ్యక్తి అరెస్ట్

**మేడ్చల్, జూన్ 26. ప్రభాతవార్త :** రెవెన్యూ అధికారుల పేరు చెప్పి డబ్బులు వసూలు చేసిన వ్యక్తిపై మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేశారు. మండలంలోని పూడూర్ గ్రామానికి చెందిన మహేందర్‌రెడ్డి సోమారం గ్రామంలో ఏర్పాటు చేసిన గంగస్థాన్ వెంచర్‌కు చెందిన బిఎల్ రెడ్డి వద్ద వెళ్లి తహసీల్దార్ కార్యాలయం నుంచి వచ్చానని చెప్పడంతో అతనికి రూ. 2 లక్షల చెక్కు ఇచ్చారు. తిరిగి అతనే మరో మారు పెద్దలకు డబ్బులు కావాలని రూ 3 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేయడం తో ఈ విషయాన్ని బిఎల్ రెడ్డి మేడ్చల్ తహసీల్దార్ శైలజ దృష్టికి తీసుకెళ్లాడు. దీంతో మహేందర్‌రెడ్డిపై తహసీల్దార్ ఫిర్యాదు చేయడంతో పోలీసులు అతనిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## యువకుడు అదృశ్యం

**షాబాద్, జూన్ 26, ప్రభాతవార్త :** యువకుడు అదృశ్యమైన సంఘటన షాబాద్ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి తెలిపిన వివరాల మేరకు....వరంగల్ జిల్లాకు చెందిన ఆలకుంట్ల ఏలియా(24) మూడు నెలల క్రితం షాబాద్‌కు కేబుల్ పనులు చేయడానికి వచ్చాడు. ఏప్రిల్ 22న ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయాడు. అప్పటి నుండి కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితుల వద్ద వెతికిన ఆచూకి లభించలేదు. అతడికి ఫోన్ చేస్తే రింగ్ అవుతుంది. ఫోన్ నెం.9701750779 కానీ ఎవరు ఎత్తడం లేదు. మామ బక్కయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి

**షాబాద్, జూన్ 26, ప్రభాతవార్త :**

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బర్ల శ్రీకాంత్ అన్నారు. బుధవారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను బంద్ చేయించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వం విద్యారంగంపై సవతితల్లి ప్రేమ చూపెడుతూ విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. పాఠశాలలు ప్రారంభమై పదిహేను రోజులు కావస్తున్నా ఇంతవరకు పాఠ్యపుస్తకాలు ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు.

పాఠశాలల్లో కనీస మౌళిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసం స్థల్లో లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ విద్యా వ్యాపారాలకు పాల్పడుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలల్లో బుక్స్, స్టేషనరీ, యూనిఫాం, షూ పేర్లతో చేస్తున్న వ్యాపారాన్ని ప్రభుత్వ అరికట్టాలన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 25వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఖాళీగా ఉన్న డీఈవో, ఎంఈవో పోస్టులను భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుతాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నగర కార్యదర్శి విజయ్, నాయకులు కుమార్, ప్రవీణ్, సంగమేశ్వర్, శివ, శ్రీకాంత్ తదితరులున్నారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలి
### జిల్లా అదనపు ఎస్పీ రవీందర్‌రెడ్డి



ర్యాలీలో పాల్గొన్న జిల్లా అదనపు ఎస్పీ రవీందర్‌రెడ్డి డిఎస్పీ శ్రీనివాసరెడ్డిలు సిబ్బంది విద్యార్థులు

**వికారాబాద్ రూరల్, జూన్ 26, ప్రభాతవార్త** డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్ కోసం బాటలు వేసుకోవాలని వికారాబాద్ జిల్లా అదనపు ఎస్పీ యు రవీందర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా పోలీసు శాఖ అధ్వర్యంలో వికారాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ ఎక్స్ రోడ్డు నుంచి ఎంఆర్‌పి పెట్రోల్ పంపు వరకు మాదక ద్రవ్యాల నిరోధం అను అంశంపై విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ అవగాహన ర్యాలీని జిల్లా అదనపు ఎస్పీ రవీందర్‌రెడ్డి, వికారాబాద్ డిఎస్పీ శ్రీనివాస్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిర్మూలనకు నడుంబిగించాలని కోరారు. చదువుకునే వయసులో యువత చెడు వ్యసనాలకు గురి కాకుండా క్రమశిక్షణతో మంచి ఆశయాలతో భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకోవాలని సూచించారు. ఎవరైనా నిషేధిత మాదక ద్రవ్యాల యొక్క సమాచారాన్ని తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు ఎస్పీ రవీందర్‌రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో వికారాబాద్ డిఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ వెంకటేశం వికారాబాద్ పిఎస్ఎస్‌హెచ్‌ఓ నాగరాజు ధరూర్ సీఐ రామకృష్ణ ఎస్సైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మేకలను అపహరించారంటూ పోలీసులకు ఫిర్యాదు

**ధారూర్, జూన్ 26, ప్రభాతవార్త** మేకలను అపహరించారని పోలీసులకు బుధవారం బాధితులు ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని మైలారం గ్రామానికి చెందిన డప్పు రాములు సోదరుడు విట్టల్ మంగళవారం మేకలను మేపుకొచ్చి సాయంత్రం ఇంటి ముందున్న రేకుల షెడ్‌లో కట్టేశాడు. అర్ధరాత్రి సమయంలో బయటకు వచ్చి చూడగా నాలుగు మేకలు కనిపించలేదు. ఉదయం చుట్టుపక్కల అంతటా వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మేకల విలువ దాదాపుగా 30,000 ఉంటుందని తెలిపాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.



న్యాయం చేయాలని ప్రొఫెసర్ కోదండరాంను కలిసిన డిఎస్సీ ప్రైవేట్ డిఎడ్ అభ్యర్థులు

## 2008, డిఎస్సీ, డిఎడ్ అభ్యర్థులకు న్యాయం చేయాలి

**వికారాబాద్,జూన్ 26,ప్రభాతవార్త;** 2008, డిఎస్సీలో క్యాలిపై అయిన ప్రైవేట్ డిఎడ్ అభ్యర్థులకు న్యాయం చేయాలని ప్రైవేట్ డిఎడ్ అభ్యర్థులు బుధవారం నాడు హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ కోందడరాం నివాసంలో అయనను కలిసి మోయోరండం అందజేశారు. ఈసందర్బంగా అభ్యర్థులు మాట్లాడుతూ. గతంలో డిఎడ్, 2007, 2009, ప్రైవేట్ డిఎడ్ అభ్యర్థులు 2008,డిఎస్సీలో వెలువడిన నోటిఫికేషన్‌లో ప్రభుత్వ డిఎడ్ అభ్యర్థులకు అవకాశం ఇచ్చారు. కానీ ప్రైవేట్ డిఎడ్ అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలని అప్పడి కాంగ్రెస్ ప్రభుత్వాని కోరడం జరిగిందని కానీ ప్రభుత్వం తప్పిదం వల్ల ప్రభుత్వ డిఎడ్ అభ్యర్థులకు అవకాశం ఇచ్చారు. కానీ ప్రైవేట్ డిఎడ్ అభ్యర్థులకు 2008, డిఎస్సీలో అవకాశం ఇవ్వలేదని దింతో అభ్యర్థులమంతా కోర్టును అశ్రయించడం జరిగిందన్నారు. దింతో అభ్యర్థులమంతా కోర్టు ఆర్డర్ ద్వారా 2008,డిఎస్సీలో అభ్యర్థులు అందరు పరీక్ష రాయడం జరిగిందన్నారు 2008, డిఎస్సీలో సెలక్షన్ లిస్టు,మెరిట్ లీస్టులో పేర్లు నమోదు అయి ఉన్నాయని ఒరిజినల్ సర్టిపికేట్స్ కుడా వేరిఫికేషన్ చేయడం జరిగిందన్నారు. కానీ ప్రైవేట్ డిఎడ్ అభ్యర్థులకు కోర్టు ద్వారా సెలక్షన్ అయిన అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వకుండా విత్‌ఓల్డ్‌లో పెట్టి అప్పటి ప్రభుత్వం అభ్యర్థులకు అన్యాయం చేసిందని ప్రొఫెసర్ కోదండరాంకు వివరించడం జరిగిందన్నారు. దింతో కోర్టు అర్డర్ ఇచ్చిన అప్పటి ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకుండా మాకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. 2008, డిఎస్సీలో కోర్టు ద్వారా పరీక్షలు రాసిన అభ్యర్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 2008, డిఎస్సీలో అభ్యర్థులకు న్యాయం చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో ప్రైవేట్ డిఎడ్ అభ్యర్థులకు కుడా న్యాయం చేయాలని కోరాడం జరిగిందని దింతో అయన సానుకులంగా స్పందించి జరిగిందన్నారు. రెండు మూడు రోజులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకేళ్ళి పరిష్కరించేలా చూస్తామని హామి ఇచ్చారని వారు పేర్కోన్నారు, ఈకార్యక్రమంలో రఘు, ప్రవీణ్, కిషోర్, రాంప్రసాద్, శ్రీనివాస్, కవిత, లత, అనంతలక్ష్మి, అనూష, మంజుల, నర్సమ్మ, వెంకటేష్, స్వప్న, శ్రీలత, మంజుల, సునీత, విజయశ్రీ, పద్మ, తదితరులు పాల్గోన్నారు,

## విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

**ఘట్‌కేసర్ రూరల్, జూన్ 26, ప్రభాత వార్త:** పోచారంలోని ప్రాథమిక పాఠశాలలోని అంగన్‌వాడీ సెంటర్‌కు బుధవారం ఎస్‌వైఆర్ పౌండేషన్ ఆధ్వర్యంలో స్మార్ట్ టీవీ, విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్ సామల యాదిరెడ్డి మాట్లాడుతూ తమ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు సహాయసహకారాలు అందిస్తున్నామని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులతో పాటు అంగన్‌వాడీ టీచర్‌ను శాలువా కప్పి సత్కరించారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్, స్మార్ట్‌టీవీని ఉచితంగా అందజేశారు. ఎస్‌వైఆర్ పౌండేషన్ ప్రధాన కార్యదర్శి సామల సందీప్ రెడ్డి, సభ్యులు సామల మణేమ్మ, సామల నందిత రెడ్డి, ఉపాధ్యక్షుడు సామల లక్ష్మణ్, అమూల్య రెడ్డి, సొసైటీ వైస్ బి. అనంత రెడ్డి, కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి, సామల బుచ్చిరెడ్డి, మెట్టు నర్సింహా రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, పి. నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## సేవ కార్యక్రమాలు చేపట్టడంలో మధురత్వమే వేరు



పశువైద్యశాలకు కుర్చీలు అందజేస్తున్న కౌన్సిలర్

**కొత్తూర్, జూన్ 26, ప్రభాతవార్త :** సేవా కార్యక్రమం చేపట్టడంలో మధురత్వవమే వేరని 10వ వార్డు కౌన్సిలర్ మాదారం నరసింహగౌడ్ అన్నారు. బుధవారం కొత్తూర్ మున్సిపాలిటీలోని కేంద్ర ప్రాథమిక పశువైద్య కేంద్రంలో కుర్చీలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న డాక్టర్లు ఈ సమస్యను డాక్టర్ స్ఫూర్తి కౌన్సిలర్ దృష్టికి తీసుళ్లారు. వార్డు కౌన్సిలర్ మాదారం నరసింహగౌడ్ వెంటనే స్పందించి తన సొంత నిధులతో పశువైద్యశాలకు కుర్చీలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు సేవ స్వభావాన్ని కనబడుచుకోవాలని తెలిపారు. సేవ చేయడంలో ఆ మధురత్వమే వేరని అన్నారు. ప్రతి ఒక్కరు ఏ రంగాల్లోనైన తమకు తోచిన సహాయం చేసి మానవత్వం చాటుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ అనితశ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ మాదారం అనురాధకృష్ణగౌడ్, మాజీ వార్డు సభ్యులు వెంకటేష్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు జనార్దన్‌రెడ్డి, వీరమోని శ్రీను తదితరులు ఉన్నారు.

## పుట్టమట్టితో 40 వేల శివలింగాల తయారీ



మేడ్చల్ అయ్యప్ప స్వామి దేవాలయంలో శివలింగాలతో వైశ్యులు

**మేడ్చల్, జూన్ 26. ప్రభాతవార్త :** వారణాసిలో ఈ ఏడాది నవంబర్ 4 నుంచి 13 వ తేదీ వరకు రిగే కోటి పార్థివ శివలింగాల పూజా కార్యక్రమానికి గాను తెలంగాణ రాష్ట్ర నుంచి పుట్టమట్టితో కోటి లింగాలను తయారు చేసి పంపించనున్నారు. అందులో భాగంగా మేడ్చల్‌లో వైశ్యులు స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో 40 వేల శివలింగాలను తయారు చేశారు. ఈ లింగాలకు బుధవారం ప్రతీక పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైశ్యులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల నియామకానికి నోటిఫికేషన్

### తాండేరు ఆర్డీఓ శ్రీనివాస్‌రావు

**తాండూరు, జూన్ 26, ప్రభాతవార్త :** తాండూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల నియామకానికి నోటిఫికేషన్ జారీ చేస్తున్నట్లు తాండూరు ఆర్డీఓ శ్రీనివాస్‌రావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలోని తాండూరులో -7, పెద్దెముల్-3, యాలాల-7, బషీరాబాద్-1 చొప్పున మొత్తం 18 రేషన్ డీలర్ల దుకాణాకలు నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని వివరించారు. అభ్యర్థులు 18సంవత్సరాల నుండి 40 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండాలని, పదోతరగతి ఉత్తీర్ణత ఉన్న వారు వచ్చే నెల 3వ తేదీ లోపు తాండూరు ఆర్డీఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. వ్రాత పరీక్ష ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని ఆర్డీఓ వెల్లడించారు.



కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయడుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న బిజెపి నాయకులు

## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు శుభాకాంక్షలు

**మేడ్చల్, జూన్ 26. ప్రభాతవార్త :** కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడును మేడ్చల్ నియోజకవర్గ బిజేపి నాయకుల కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఘట్‌కేసర్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, గుండ్లపోచంపల్లి మున్సిపల్ కౌన్సిలర్ మల్లికార్జున్ ముదిరాజ్, నాయకులు సుదర్శన్, వెంకటేష్ ముదిరాజ్, కిరణ్‌రెడ్డి, సోనియ తదతరులు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు.

## సికిల్ సెల్ ఎనీమియా నిర్మూలన అవగాహన ర్యాలీ




మేడ్చల్‌లో ర్యాలీ నిర్వహించిన విద్యారులు

**మేడ్చల్, జూన్ 26. ప్రభాతవార్త :** మేడ్చల్ పట్టణంలోని సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ ఎస్టీ బాలుర వసతి గృహం విద్యార్థులతో ఈ సందర్భంగా పట్టణంలో నినాదాలతో ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో సికిల్ సెల్ ఎనీమియా జిల్లా ఇంచార్జ్ మాలోత్ సైదా, జిల్లా గిరిజన అధికారి వినోద్ కుమార్, ధన్‌రాజ్ నాయక్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మరియమ్మ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఉద్యోగ నియామకాల కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### సిద్దార్థ కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్




ఉద్యోగ నియామక కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్

**తాండూరు, జూన్ 26, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువత ఉద్యోగ నియామక కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాండూరు పట్టణంలోని సిద్దార్థ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్ తెలిపారు. బుధవారం తాండూరు పట్టణంలోని పీపుల్స్ డిగ్రీ కళాశాలలో ఉద్యోగ నియామకాల కేంద్రాన్ని సిద్దార్థ ప్రిన్సిపాల్ నరేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిగ్రీలో ప్రవేశాలు పొందే విద్యాంర్థులతో పాటు నిరుద్యోగ యువత కోసం ఈ ఉద్యోగ నియామకాల కేంద్రం సలహాలు, సూచనలు అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంత యువకులకు ఉద్యోగ అవకాశాలపు కల్పించేందకు ఈ కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీపుల్స్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యానంద్, చంద్రకళ, నాగేశ్వరచారీ, రవీందర్‌రెడ్డి, అద్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్‌ల పితామహుడు చత్రపతి సాహూ మహారాజ్



చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పిస్తున్న నేతలు

**తాండూరు, జూన్ 26, ప్రభాతవార్త :** రిజర్వేషన్‌ల పితామహుడు చత్రపతి సాహూ మమరాజ్ అని బిఎస్‌పి పార్టీ ఇంచార్జ్ చంద్రశేఖర్ అన్నారు. బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్యానికి 45సంవత్సరాల ముందే మన దేశంలో అణచివేయబడిన జాతులను అభివృద్ధిలోకి తీసుకురావడానికి చత్రపతి శివాజీ మహారాజ్ మనుమడు సాహు మహారాజ్ అని ఆయన గుర్తు చేశారు. మహత్మా జ్యోతీబాపూలే చొరవతో చదువుకున్న శూద్ర కులాలకు ఉద్యాగాలు కల్పించాలని సాహు మహారాజ్ 50శాతం రిజర్వేషన్ కల్పించాలరని అన్నారు. సాహు మహారాజ్ కల్పించిన రిజర్వేషన్లను అమలుపరిచి ఉంటే అన్ని కులాలు, జాతులు అన్ని రంగాలలో అభివృద్ధి చెంది ఉండేవారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యమూర్తి, నరేందర్ ముదిరాజ్, జగన్, బాలక్రిష్ణ, సాయి తదితరులు పాల్గొన్నారు.




పాఠశాలను బంద్ చేస్తున్న ఏబీవీపీ నాయకులు

## ఏబీవీపీ పిలుపుమేరకు విద్యాసంస్థలు బంద్

**కొత్తూర్, జూన్ 26, ప్రభాతవార్త :** ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు బుధవారం కొత్తూర్ మండల పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలలను ఏబీవీపీ బంద్ చేయించారు. ఈసందర్భంగా ఏబీవీపీ మండల కన్వీనర్ నరేష్‌చారి మాట్లాడుతూ... అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ కార్పోరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకుని ఫీజు నియంత్రణ చట్టాని తేవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఖాళీగా ఉన్న 24వేల టీచర్ పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలన్నారు. అలాగే గుర్తింపు లేని ప్రైవేట్ పాఠశాలలను మూసివేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో

## మాజీ సర్పంచ్ మృతదేమానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

**కడ్తాల్,జూన్ 26 ప్రభాతవార్త :** ముద్విన్ మాజీ సర్పంచ్ ఈర్లపల్లి యాదయ్య రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధాకరమని ఆయన కాంగ్రెస్ పార్టీకి ముద్విన్ గ్రామ సర్పంచ్‌గా చేసిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం యాదయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. యాదయ్య కుటుంబ సభ్యులకు రూ. 5 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాట నరసింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



మాజీ సర్పంచ్ యాదయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే

## మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

**కేశంపేట,జూన్ 26,(ప్రభాతవార్త):** మండలకేంద్రంలోని బుధవారం మంచె అంజమ్మ ఆకిస్మికంగా మృతిచెందారు. యెన్నం శ్రీధర్‌రెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న కేశంపేట మండల జెడ్పిటిసి విశాల శ్రవణ్‌రెడ్డి 5000 వేలు మరియు తలసాని పవన్‌కుమార్‌రెడ్డి 3000 వేల రూపాయలు ఆర్థిక సాయంగా ఎన్ని శ్రీధర్‌రెడ్డి ద్వారా మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు.

## కేశంపేటలో పాఠశాలల బంద్ విజయవంతం



కేంపేట మండల పరధిలోని కోనాయపల్లిలో పాఠశాలను బంద్ చేయిస్తున్న ఏబివిపి విద్యార్థులు

**కేశంపేట,జూన్ 26,(ప్రభాతవార్త)** ఏబివిపి రాష్ట్ర శాఖ బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాల విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చిందని ఏబివిపి నాయకులు పొప్పరి నరేందర్ అన్నారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల ఫీజుల దాందాను అరిక్టడంలో విఫలమైన ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించాలి. డిఈవో ఎంఈవో పోస్టులు భర్తీ చేయక పాఠశాల విద్య పర్యవేక్షణ ఎలా సాధ్యమో ప్రభుత్వ సమాధానం చెప్పాలి. సంవత్సరాల తరబడి ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలు ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సమస్యలపై నిత్యం విద్యార్థి పరిషత్ నుంచి అధికారులకు వినతిపత్రాలు అందజేసినప్పటికీ పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఒకమైపు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేక సరిపడ అధ్యాపకులు లేక నానా అవస్థలు పడుతుంటే మరోవైపు ప్రైవేటు కార్పోరేట్ పాఠశాలలు లక్షలకు లక్షలు ఫీజులు దండుకుంటున్న వైనం ఇవేవి పట్టించుకోనటువంటి ప్రభుత్వం కేవలం చర్యలు తీసుకుంటామంటూ హామీలు ఇస్తూ చేతులు దులపుకుంటుందని అన్నారు.

## దొంగతనం చేసిన వ్యక్తులకు రిమాండ్

**కేశంపేట,జూన్ 26,(ప్రభాతవార్త)** కేశంపేట మండల పరిధిలోని లేమామిడి గ్రామంలో గత 19వ తేదీన సాయంత్రం గ్రామానికి చెందిన ఏరువ జయమ్మ భర్త కృష్ణారెడ్డి అను మహిళ లేమామిడి గ్రామ శివారులో తన పొలం వద్ద ఆవులను మేపుతుండగా గుర్తు తెలియని వ్యక్తులు వెనకాల నుంచి వచ్చి ఆమె మెడలోని బంగారు పుస్తెలతాడును దొంగిలించుకుని పారిపోయ్యారు. కేశంపేట పోలీసు వారి విచారణ చేపట్టి అట్టి గొలుసును దొంగతనం చేసిన వ్యక్తులు హైదరాబాద్ మైలార్ దేవ్‌పల్లికి చెందిన సోమ నరేష్ తండ్రి శ్రీనివాస్ మరియు అని భార్య బైండ్ల బిందుగా గుర్తించి వాళ్లిద్దరిని బుధవారం అరెస్ట్ చేసి వారి వద్దనుంచి నాలుగు తులాల బంగారు పుస్తెల తాడును రికవరీ చేసి రిమాండ్ చేసిన జైలుకు పంపించారు. వీళ్లిద్దరిపై గతంలో మైలార్‌దేవ్ పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో కేసులు వున్నాయి.

## యువత తమ స్వేచ్ఛను దుర్వినియోగం చేసుకోవద్దు : సీఐ



మాట్లాడుతున్న సీఐ లక్ష్మారెడ్డి

**చేవెళ్ల,జూన్ 26 ప్రభాతవార్త :** యువత, విద్యార్థులు తమ స్వేచ్ఛను దుర్విని యోగం చేసుకోవద్దని, ఎలాంటి అలవాట్లకు లోను కావద్దని చేవెళ్ల సీఐ లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం చేవెళ్లలోని వివేకానంద కళాశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హైదరాబాద్‌కే పరిమితమైన డ్రగ్స్ నేడు గ్రామానికి వచ్చిందని ఈ మహమ్మారికి బానిస కావద్దని అన్నారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని, వాటికి బానిసగా మారి జీవితాలు నాశనం చేసుకోవద్దని అన్నారు. నూరేళ్ల జీవితాన్ని మత్తులో ముంచి కుటుంబాన్ని రోడ్డున పడవేయవద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రదీప్,కళాశాల ప్రిన్సిపాల్ సి.జైపాల్ రెడ్డి, డైరెక్టర్ సి. ఇంద్రసేనారెడ్డి, అధ్యాప బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కుల్కచర్ల పారిశుద్ధ కార్మికులు బిక్షాటన



కుల్కచర్ల అంగడిబజార్‌లో బిక్షాటన చేస్తున్న పంచాయతి కార్మికులు

**కుల్కచర్ల; జూన్ 26 ;ప్రభాతవార్త;** కడుపునిండా తిన్నవాడిని తిన్నావా అని అడుగుతాం అదే తిండికి లేనివాడిని పలకరించడానికి కూడా సాహసించరు.కుల్కచర్ల గ్రామ పంచాయతి కార్మికులు దుస్థితి కూడా అలాగే మారింది.చుట్టు పక్కల గ్రామ పంచాయతీలలో రెండు మూడు నెలలకు ఒకసారి వేతనాలు అందుతున్నాయి.కుల్కచర్ల పారిశుద్ధ కార్మికులకు మాత్రం ఏకంగా 8నెలల నుండి వేతనాలు అందట్లేదు.బ్రతుకు భారంతో కుటుంబపోషనకు విధులో చేరి చెత్తకుప్పల వెంట మురికి కాలువలతో సహవాసం చేస్తూ అనారోగ్యంతో భాదపడుతున్నా దినదిన గండంగా పనులు చేస్తున్నాం.కాని ప్రభుత్వాలు మాత్రం మపై శీతకన్ను అవలంబిస్తున్నదని వార్త విలేఖరి దగ్గర గోడు వెళ్లబోసుకున్నారు.బుధవారం కుల్కచర్ల మండల కేంద్రంలో కూరగాయల సంత జరుగుతుంది. అందులో కూరగాయలు బిక్షాటన చేస్తూ మాట్లాడుతూ పేదరికం వల్ల కుటుంబ పోషనకై పారిశుద్ధ కార్మికులుగా విధులు నిర్వహిస్తూ బ్రతుకు బండిని నడుపుతున్నామని 8నెలలుగా జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు వాపోయారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వేతనాలు అందేలా చొరవ తీసుకోవాలని వారు వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో కారోబార్ వెంకటయ్య,రావిరాల యాదయ్య,కొండ యాదయ్య, బూరకొండ కేశవులు,గుడల రమేష్,పోతగల్ల వెంకటయ్య,నాగని వెంకటయ్య, కర్రె వెంకటయ్య,బువని చంద్రయ్య,కోనిగల్ల బాబు కొడుదూటి బాలమ్మ,రాధ,కవిత,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛ ఆదిభట్ల కార్యక్రమం

**ఆదిభట్ల జూన్26,ప్రభాతవార్త :** ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛ ఆదిభట్ల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మరి నిరంజన్ రెడ్డి పాల్గొని మాట్లాడారు...పరిసరాల్లో పరిశుభ్రత ,అభివృద్ధి,సంక్షేమమే ధ్యేయంగా అన్ని వార్డులలో వివిధ శాఖల అధికారులతో కలిసి గడపగడపకు తిరుగుతూ ప్రజలకు ఉన్న సమస్యలను తెలుసుకున్నామని వాటిని పరిష్కరించేందుకు కావలసిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు వర్తింప చేస్తానని పేర్కొన్నారు. ఆదిభట్ల బస్‌స్టాప్ పరిసర ప్రాంతాలలో కొన్ని సంవత్సరాల నుండి పేరుకుపోయిన చెత్తను శుభ్రపరిచారు.అనంతరం గ్రామంలోని స్మశాన వాటికకు నిధులు కేటాయించారు.ఎస్సీ స్మశాన వాటిక మరమ్మతు పనుల కోసం కూడా 20 లక్షల వరకు కేటాయించారు.మనిషి మనుగడకు ఆరోగ్యానికి పరిసరాలు పరిశుభ్రత చాలా ముఖ్యమని పేర్కొన్నారు.ప్రజల సౌకర్యార్థం వీది దీపాలు,తాగు నీరు డ్రైనేజీ వ్యవస్థకు ఏది అవసరమైన తక్షణమే ఏర్పాటు చేస్తానని తెలిపారు. వర్షాకాలం ప్రారంభమైంది కాబట్టి డ్రైనేజీలోని చెత్తచెదారం ఉన్న చోట వాటిని వెంటనే తొలగించేలా ఏర్పాటు చేస్తానని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ,డిఈ శిల్ప,కో ఆప్షన్ సభ్యులు పల్లె గోపాల్ గౌడ్,కౌన్సిలర్లు నాయకులు సాంబయ్య గౌడ్,భూపతి గల్లా రాజు,పాండురంగారెడ్డి, సాయిబాబా గౌడ్ రజనీకాంత్ గౌడ్,నరసింహ,వెంకటయ్య ,కృష్ణ, మున్సిపాలిటీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

### సెంట్రల్ లైటింగ్ సిస్టం త్వరలో ఏర్పాటు చేస్తాం : మరి నిరంజన్ రెడ్డి

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిపట్ల మున్సిపాలిటీలో జరిగిన ఎలక్ట్రిసిటి రివ్యూ మిటింగ్‌లో పాల్గొన్న మరి నిరంజన్ రెడ్డి పెరుగుతున్న రద్దీని దృష్టిలో పెట్టుకొని ఆదిభట్ల బస్‌స్టాప్ నుండి టిపిఎస్ వరకు ఉద్యోగుల ,ప్రజల సౌకర్యార్థం భద్రతా కోరకు సెంట్రల్ లైటింగ్ సిస్టం త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.త్వరలో నాదర్గుల్ నుండి ఆదిభట్ల వరకు లైటింగ్ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైంది అన్నారు. ఎలక్ట్రిసిటి రివ్యూ మీటింగ్‌లో ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ అధికారులు ,నాయకులు,మున్సిపల్ అధికారులు,మద్దతు తెలిపారు.

## యాచారంలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా విద్యార్థుల ర్యాలీ



డ్రగ్స్ పై ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు, విద్యార్థులు

**యాచారం జూన్26,ప్రభాతవార్త :** డ్రగ్స్‌కు బానిసై విద్యార్థులు యువత చెడుదోవన నడవరాదని యాచారం సిఐ శంకర్ కుమార్ తెలిపారు.బుధవారం యాచారం మండల కేంద్రంలోని సాగర్ రహదారిపై డ్రగ్స్‌కు వ్యతిరేకంగా గురుకుల కళాశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి అవగాహన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సిఐ శంకర్ కుమార్,గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ కూకుంట్ల యాదయ్య మాట్లాడుతూ...యువత సన్మార్గంలో నడవాలని చెడ్డ అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.డ్రగ్స్ గ్రామీణ ప్రాంతాలకు వ్యాపించిందని వాటిని దరిచేరకుండా సమాజంలో పౌరులందరూ బాధ్యతగా నివారించే ప్రయత్నం చేయాలని కోరారు.విద్యార్థుల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని పిల్లల ప్రవర్తన గుర్తిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులే బాధ్యతగా ఉంటే డ్రగ్స్ అనేది దరిచేరదని నిర్లక్ష్యం వహిస్తే నిండు జీవితం బలవుతుందని అన్నారు.బంగారు భవిష్యత్తు ఉన్న విద్యార్థులు యువత చెడుతోవలో పడకుండా ఉండాలంటే డ్రగ్స్ లాంటి వాటిని నివారించి బాధ్యతగా వారిపై శ్రద్ధ వహించి పర్యవేక్షణ చేయాల్సి ఉంటుందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో యాచారం పోలీస్ శాఖ ఎస్సై గోపాల్,సిబ్బంది,ఉపాద్యాయులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలి




డ్రగ్స్ పై అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు,విద్యార్థులు

**ఆదిభట్ల జూన్26,ప్రభాతవార్త :** ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని కొంగరకలాన్ జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుని రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మారక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు లక్కరాజు ,రవీందర్ రావు పాల్గొని మాట్లాడుతూ....అంతర్జాతీయ మారకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం మన పాఠశాలలో నిర్వహించడం ఆనందంగా ఉందని విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా ఉండాలంటే చిన్నతనం నుండే వారికి వాటి వల్ల వచ్చే అనర్థాలు అనారోగ్యాలు వంటి అవగాహన కల్పించడం ముఖ్యమని తెలిపారు. ఆదిభట్ల మున్సిపాలిటీని మాదకద్రవ్యాల రహిత మున్సిపాలిటీగా మర్చాలని తెలిపారు.బాల్యంలోనే పిల్లల భవిష్యత్తును సక్రమంగా నిర్వహించే బాధ్యత మన ఉపాధ్యాలని తెలిపారు.సమాజంలో ప్రతి ఒక్కరికి విద్య,ఆరోగ్యం ముఖ్యమని తెలిపారు.విద్యార్థులు మంచిగా చదువుకుని వారి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు.

### మాజీ సిఎం కెసిఆర్‌ను కలిసిన బిఆర్ఎస్ నాయకులు బాల్‌రామ్

**శామీర్‌పేట, జూన్ 26, ప్రభాతవార్త** తూంకుంట మున్సిపాల్టీ బిఆర్ఎస్ యువజన నాయకులు బాల్‌రామ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావును మర్యాదపూర్వకంగ కలిశారు. బుధవారం శామీర్‌పేట మండలం తూం కుంట మున్సిపాల్టీ ఉప్పర్‌పల్లి (2వ వార్డు) బిఆర్ఎస్ యువజన నాయకులు బాల్‌రామ్ మాజీ సిఎం కెసిఆర్‌ను ఎర్రవల్లిలోని ఫామ్‌హౌజ్‌కు వెళ్లి మర్యాదపూర్వకంగ కలిసి ఆశీస్సులు అందుకున్నారు. బిఆర్ఎస్‌లో యువతకు మంచి భవిషత్ ఉంటుందని కెసిఆర్ అన్నారని యువజన నాయకులు బాల్‌రామ్ పేర్కొన్నారు.



మాజీ సిఎం కెసిఆర్‌ను కలిసిన తూంకుంట బాల్‌రామ్ దృశ్యం

## అంకింత భావంతో పనిచేసే ఉద్యోగులకు గుర్తింపు



హెడ్ కానిస్టేబుల్ జయరాములుని సన్మానిస్తున్న సిఐ శివప్రసాద్, పోలీస్ సిబ్బంది

**కడ్తాల్,జూన్ 26 ప్రభాతవార్త :** అంకిత భావంతో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులకు సమాజంలో గుర్తింపు లభిస్తుందని సిఐ శివప్రసాద్ అన్నారు. కడ్తాల్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న జయరాములు బదిలీలో భాగంగా మేడ్చల్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. ఈ మేరకు బుధవారం పోలీస్ స్టేషన్‌లో సిఐ శివప్రసాద్ ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ జయరాములును పోలీస్ సిబ్బంది శాలువాలతో సన్మానించారు. ఆయన అందించిన సేవలను పలువురు కానిస్టేబుళ్ళు కొనియాడారు.



యువతీయువకులకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

## పెద్దతుప్పరలో మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం ఊరేగింపు

**శంషాబాద్,జూన్ 26,(ప్రభాతవార్త)** ప్రతి ఒక్కరూ మాదక ద్రవ్యాలను నిర్మూలించాలని శంషాబాద్ ఇన్‌స్పెక్టర్ నరేందర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సం దర్భంగా శంషాబాద్ మండలంలోని బుధవారం ఊరేగింపు నిర్వహించారు. సంకల్ప్ (ఎన్జీవో) ఆధ్వ ర్యంలో బుధవారం మాదక ద్రవ్యాల వినియో గం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇన్‌స్పెక్టర్ సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ మాదకద్రవ్యాలు సేవించడంతో యువతి యువకులు విచక్షణ కోల్పోయి తాము ఏంచేస్తున్నామో కూడా అర్థం కాని పరిస్థితుల్లోకి కూరుకు పోతు న్నామని అన్నారు. ఎక్కడైనా మాదక ద్రవ్యాలు విక్రయిస్తున్నట్లు తెలిసే వెంటనే తమకు సమాచారం అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిటికెల వెంకటయ్య ప్రవంతి అంకిత రావు జలజ మంజుల అస్మిత తదితరులు పాల్గొన్నారు.

## జేఏసీ అధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం

**బొంరాస్‌పేట్,జూన్26,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల ఎంఆర్‌సీ ఉపాధ్యాయ జేఏసీ అధ్వర్యంలో బదిలీపై మండలానికి వచ్చిన నూతన జీఎచ్ఎంలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన ఉత్సహంతో పేద విద్యార్థులకు ఇంకా మే రుగైన విద్యాబోధనతో మండలంను రానున్న పదవ తరగతి ఫలితాల్లో అన్ని పాఠశాలలు 10:10 సాధించాలని వారు కోరుకున్నారు.దుద్యాల విజయరామరావు,చౌదర్‌పల్లి రవీందర్‌గౌడ్,హాకీంపేట్ నరేందర్, కుదురుమళ్ళ ప్రతాపరెడ్డి జీఎచ్ఎంలను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ రామ్‌రెడ్డి,నోడల్ ఆఫీసర్ హరిలాల్, ఎంపిడిఓ వెంకన్నగౌడ్,ఉపాధ్యా యులు గౌరారం గోపాల్, అనిల్‌కుమార్,రవీందర్‌గౌడ్,జలంధర్‌రెడ్డి,మేరాజ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన కార్పోకేటర్ శాలిని



కాంగ్రెస్‌లో చేరిన పీర్జాదిగూడ కార్పోరేటర్ కుర్ర శాలిని

**బోడుప్పల్, జూన్ 26 (ప్రభాతవార్త):** పీర్జాదిగూడ నగర పాలక సంస్థ బిఆర్ఎస్ కార్పోరేటర్ కుర్ర శాలిని కాంగ్రెస్ పార్టీలో చేశారు. మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెడ్డి సుధీర్‌రెడ్డి, నియోజక వర్గం కాంగ్రెస్ ఇంచార్జి తోటకూరి వజ్రేష్ యాదవ్‌ల సమక్షంలో బుధవారం కాంగ్రెస్‌లో చేరా రు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్, కాం గ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, నాయకులు దర్గ దయాకర్‌రెడ్డి, వంగే టి ప్రభాకర్‌రెడ్డి, పలువురు కార్పోరేటర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాడ్గులలో ఎబివిపి బంద్ విజయవతం



ఎంఈఓకు వినతి పత్రం అందజేస్తున్న ఎబివిపి నాయకులు

**మాడ్గుల,జూన్26,ప్రభాతవార్త:** ప్రైవేటు పాఠశాలలో అధిక ఫీజులులకు వ్యతిరేకంగా రాష్ట్ర ఎబివిపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మాడ్గుల మండలంలో దండు కార్తీక్‌గౌడ్ అధ్వర్యంలో పాఠశాలలు బంద్ చేయిం చడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం అధిక ఫీజులులను అరికటిఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.పాఠశాలలో కనిసం మౌళిక సదుపా యాలు కల్పించాలని కోరారు.అనంతరం ఎంఈఓ సర్దార్ నాయక్ వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో గౌని చంద్రశేఖర్‌గౌడ్,రాకేష్,పవన్,గణేష్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటులో మధ్యాహ్న భోజన కార్మికురాలు మృతి



కమలమ్మ మృతదేహంపై పూలమాలవేస్తున్న స్వప్న

**తలకొండపల్లి, జూన్ 26, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండలంలో మధ్యాహ్న భోజన కార్మికురాలు కమలమ్మ ఎడవెల్లి గ్రామంలో పాము కాటులో మృతి చెందింది. ఆమె పార్థిదేహంపై పూలమాలవేసి ప్రము ఖులు, నాయకులు నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మధ్యాహ్న భోజనం రాష్ట్ర అధ్యక్షురాలు స్వప న్న జిల్లా కోశాధికారి సరిత సిఐటి యు జిల్లా నాయకులు పోచమని కృష్ణ చింతపట్ల ఎలేషా ఇబ్రహీం పట్నం నాయకురాలు శిరీష అమనగల్ ఏరియా కన్వీనర్ పెంటయ్య అమనగల్లు మధ్యాహ్న భోజ నం కార్మికురాలు పద్మ మాడుగుల శ్రీలత తలకొండపల్లి రమాదేవి కడ్తాల్ లక్ష్మమ్మ అధ్యక్షులు కార్యదర్శులు సుక్క పురం సిపిఎం పోశయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఉత్తమ కంపెనీల జాబితాలో సింక్రోనీకి రెండవ స్థానం

ప్రీమియర్ కన్స్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీ సింక్రోనీ పని చేయడానికి భారతదేశంలోని అత్యుత్తమ కంపెనీలలో ఒకటిగా గుర్తిం పు పొందిందని వెల్లడించింది. సానుకూల ఉద్యోగ కేంద్రీకృత కార్యా లయ సంస్కృతిని పెంపొందించడంలో జాతీయ నాయకుడిగా తన స్థానాన్ని పదిలపరుచుకుంటూ ఈ అవార్డును వరుసగా ఏడవ సంవ త్సరం సింక్రోని సాధించింది. ఈ గుర్తింపు సింక్రోనీలో మేము కలిగి ఉన్న కష్టపడి పనిచేసే బృందానికి గొప్ప గౌరవంగా నిలుస్తుంది.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### గుండాల పిఎసిఎస్ చైర్మన్ నక్క బుచ్చిరెడ్డి.

**చేవెళ్ల, జూన్ 26 ప్రభాతవార్త :** ఉచిత వైద్య శిభిరాలను ప్రజలు సద్వినియో గం చేసుకోవాలని గుండాల పిఎసిఎస్ చైర్మన్ నక్క బుచ్చిరెడ్డి అన్నారు. బుదవారం చేవెళ్ల మండల పరిధిలోని గుండాల గ్రామంలో పట్నం మహేందర్ రెడ్డి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామాల్లో ఉచిత వైద్య శిభిరాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిభిరాలను ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. అదేవిధంగా ఈ వైద్య శిభిరంలో 360 మందికి వివిధ వైద్య పరీక్షలను నిర్వహించి మందులను అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

### సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్



ఆర్డీవో సాయిరాంకు వినతి పత్రం ఇస్తున్న సిఐటియూ నాయకులు, జీపి కార్మికులు

**చేవెళ్ల, జూన్ 26 ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియూ చేవెళ్ల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఆర్డీవో సాయిరాంకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....గ్రామ పంచాయతీ కార్మికులకు సమయానికి జీతాలు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమయానికి వేతనాలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జీవో 51 ప్రకారం రూ.9500 వేతనం, గుర్తింపు కార్డులు, సబ్బులు పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం కల్పించాలని,కనీస వేతనం రూ.26వేలు నిర్ణయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ నాయకులు, గ్రామ పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మొయినాబాద్‌లో ఎబివిపి బంద్ విజయవంతం



మొయినాబాద్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ఎబివిపి విద్యార్థులు

**మొయినాబాద్, జూన్ 26 ప్రభాతవార్త :** ఎబివిపి రాష్ట్ర పిలుపు మేరకు మొయినాబాద్ మండల వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ విజయవంతం చేయ డం జరిగింది.ఈ సందర్భంగా ఏబివిపి స్టేట్ టెక్నికల్ సెల్ కో కన్వీనర్ రాకేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడంలో రా ష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. గత ప్రభుత్వాలలో ఎలాంటి సమస్యలు అయితే ఉన్నాయో అవే సమస్యలు ఇకా ఉన్నాయన్నారు. పేద మధ్యతరగతి గ్రామీణ విద్యార్థులు అనేక మంది ప్రభుత్వ పాఠశాలలో ఉన్నారని పరిస్థితులకు భయపడి వారి తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రైవేట్ స్కూలల్లో చదివించడా నికి మొగ్గు చూపుతున్నారన్నారు. దీనిని ఆసరాగా తీసుకుని ప్రైవేట్ కార్పోరేట్ పాఠశాల యాజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆయన ఆం దోళన వ్యక్తం చేశారు. వెంటను విద్యాశాఖ మంత్రిని నియామకం చేసి గత ప్రభుత్వాల తప్పిదాలను ఈ ప్రభుత్వ చేయకుండా ఉండాలని ఆయన సూచిం చారు. ఈకార్యక్రమంలో శివ భరత్ సాయి కేశవ్ మని రాకేష్ అచల్ సూర్య చందు మహేష్ తదితరులు పాల్గొన్నారు

## దళిత విద్యార్థికి న్యాయం చేయండి

**షాబాద్, జూన్ 26, ప్రభాతవార్త :** దళిత విద్యార్థికి న్యాయం చేయాలని ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినయ్‌కుమార్, ఉపాధ్యక్షుడు బేగరి రాజు అన్నారు. బుధవారం నగరంలోని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు లక్ష్మీనారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....స్వాతంత్ర్యం వచ్చి 76సంవత్సరాలు గడిచిన నేటికి దళితులపై దాడులు జరగడం అమానుషం అన్నారు. షాబాద్ మండలంలోని కేసారం గ్రామంలో 7వ తరగతి చదువుతున్న యాదగిరిపై దాడి చేయడం దారుణమన్నారు. నింధితుడు మధుసూదన్‌రెడ్డి, కుమారుడు జగన్‌మోహన్‌రెడ్డిపై కూడా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి చార్జీ షీట్ చేయాలన్నారు. వారిని అరెస్టు చేసి, బాధితునికి న్యాయం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సంఘం రాష్ట్ర కోశాధికారి ప్రమోద్‌కుమార్, కార్యదర్శి అప్పల రాజు, మీడియా కార్యదర్శి యాదగిరి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు నాగరాజు, నాయకులు దినేష్, రాందేవ్ తదితరులున్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

**హుస్నాబాద్, జూన్ 26, ప్రభాతవార్త :** ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సర్ ఆకుల రజితవెంకన్న అన్నారు. బుధవారం నాలుగో వార్డులో జెసిఎల్ ఫౌండేషన్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో తడి,పొడి చెత్త బుట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ఇంట్లోనే తడి పొడి చెత్తలను వేరుచేసి మున్సిపల్ వాహనాలకు అందించాలన్నారు. ఇంట్లో మొక్కలు ఉన్నవారు తడి,పొడి చెత్తలతో వేరు చేసుకుని కంపోస్టు ఎరువు తయారు చేసుకుని వాడుకో వచ్చున్నారు. అంతేకాకుండా నిత్యావసర సరుకుల కోసం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లను కాకుండా బట్టసంచులు వాడాలని సూచించారు. ప్లాస్టిక్ వాడ కం వల్ల జరిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. నిబంధనలు ఉల్లంగించి ఎవరైనా ప్లాస్టిక్ వాడితే వారికి జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కమిష నర్ మల్లిఖార్జున్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాల ఎల్లం, అధికారులు రవికుమార్, వెంకటేష్, జెసిఎల్ ఫౌండేషన్ ఫౌండర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

### జీలుగ సాగుతో పంటలకు లాభాలు : ఏవో

**చేర్యాల (మద్దూరు), జూన్ 26,ప్రభాతవార్త :** జీలుగ సాగుతో పంటలకు విశేషమైన లాభాలు ఉంటాయని మద్దూరు వ్యవసాయ అధికారి బి.రామ కృష్ణ తెలిపారు. బుధవారం మండలకేంద్రం పరిసరాల్లోని జీలుగ పంటలను ఏవో పరిశీలించారు. అనంతరం ఏవో మాట్లాడుతూ జీలుగ సాగుతో నేల సారవంతమై అధిక పంట దిగుబడులు సాధించవచ్చునని,భావితరాలకు ఎలాంటి రసాయనిక ఎరువులులేని నాణ్యమైన,ఆరోగ్యవంతమైన ఆహార పంటలు అందిచ వచ్చున్నారు రైతులకు సూచించారు.ఆయనతో ఏఈవో రాకేష్, రైతులు ఉన్నారు.

### మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బిఎస్‌పి నేతలు

**హుస్నాబాద్, జూన్ 26, ప్రభాతవార్త :** పట్టణానికి చెందిన తొలితరం వైద్యులు బొద్దున రంగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన గందుల శంకర్, హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ పచ్చిమట్ల రవిందర్ గౌడ్ బుదవారం వారి కుటుంబ సభ్యులనుపరామర్శించారు.ఈ సందర్భంగా వారి మృతికిగల కారణాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.పరామర్శించిన వారిలో ఆ పార్టీ నాయకులు వేల్పుల రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.




మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేసిన మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి, పాల్గొన్న ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు,జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, ఎంపిటిసి,మాజీ సర్పంచు

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

### మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి

**శామీర్‌పేట, జూన్ 26, ప్రభాతవార్త** మహిళలు స్వయం ఉపాధి పొంది ఆర్థికంగ ఎదగాలని, అన్ని రంగాలలో రాణించాలని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి సూచించారు. బుధవారం శామీర్‌పేట మండలం లోని లాల్‌గడిమలక్‌పేట్‌లో మహిళలు కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు అందజేసి, సుమారు 70మంది మహిళలకు ఉచితంగ కుట్టు మిషన్లను ఎమ్మెల్యే మల్లారెడ్డి పంపిణీ చేశారు. ఎస్సీ కార్పోరేషన్, ప్రో ఫ్యాషన్ అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు శిక్షణ ఇవ్వటం జరిగింది. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగ మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి మాట్లాడుతూ మహిళలు మూడు నెలల పాటు కుట్టు శిక్షణ పొందినందున ఉచితంగ కుట్టు మిషన్లను పంపిణీ చేయటం జరుగుతుందని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలు స్వశక్తితో రాణించటానికి కృషి చేయాలన్నారు. మహిళలు కుట్టు శిక్షణ ద్వారా జీవనోపాధి పొందటానికి అవకాశం ఉందని శిక్షణ ఇచ్చి ఉచితంగ కుట్టు మిషన్లు అందజేయటం జరిగిందని శిక్షణ ఇచ్చిన వారిని ఎమ్మెల్యే మల్లారెడ్డి అభినందించారు. లాల్‌గడిమలక్‌పేట్ గ్రామ మహిళలు ఉత్సాహంగ ఉన్నారని, శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట ఎంపిపి డి.ఎల్లుబా యిబాబు, జడ్పీటిసి సభ్యురాలు ఎం.అనితలాలయ్య, జడ్పీకోఆప్షన్ సభ్యులు జహీర్, ఎంపిటిసి ఎ.ఇందిరరాజిరెడ్డి, గ్రామ మాజీ సర్పంచు సి.శ్రీనివాస్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు వంగ వెంకట్‌రెడ్డి, టి. జగదీశ్వర్‌గౌడ్, పి.సతీష్‌రెడ్డి, మాజీ సర్పంచులు గుర్క కుమార్, ఎస్. మోహన్‌రెడ్డి, నాయకులు నర్సింహ్మారెడ్డి, బాబు, లాలయ్య, రాజిరెడ్డి, యూసుఫ్‌బాబ,ప్రభాకర్‌రెడ్డి, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

### శామీర్‌పేట సొసైటీ చైర్మన్ మధుకర్‌రెడ్డికి పురస్కారం



శామీర్‌పేట సొసైటీ చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డికి రైతులకు ఉత్తమ సేవలు అందించినందుకు డిసిసిబి బ్యాంకు నుంచి పురస్కారం అందటంతో డిసిసిబి చైర్మన్ సత్తయ్య సన్మానించి అభినందించిన దృశ్యం

**శామీర్‌పేట, జూన్ 26, ప్రభాతవార్త** శామీర్‌పేట రైతు సేవా సహకార సంఘం చైర్మన్, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డికి రైతులకు ఉత్తమ సేవలు అందించినందుకు, రుణవసూల్లోనూ ముందంజలో ఉన్నందున ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సహకార కేంద్ర బ్యాంకు నుంచి ఉత్తమ పురస్కారం లభించింది. బుధవారం జిల్లా మహాజన సభలో శామీర్‌పేట సొసైటీ చైర్మన్,డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డికి డిసిసిబి బ్యాంకు చైర్మన్ కె.సత్తయ్య పురస్కారాన్ని, మెమోంటోను అందజేసి సన్మానించి సత్కరించి అభినందించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సహకార కేంద్ర బ్యాంకు మహాజన సభలో ఆయన పురస్కారాన్ని అందుకున్నారు. 2023-2024 సంవత్సరానికి సంబంధించి ఉత్తమ సేవలను గుర్తించి డిసిఎంఎస్ వైస్‌చైర్మన్‌గా, శామీర్‌పేట సొసైటీ చైర్మన్‌గా అందిస్తున్న సేవలను గుర్తించి జిల్లా డిసిసిబి బ్యాంకు ఆర్.మదుకర్‌రెడ్డికి ఉత్తమ పురస్కారం లభించిందని పలువురు డైరక్టర్లు,చైర్మన్లు అందరు పాల్గొని ఆయనను అభినందించారు. అదే విధంగ శామీర్‌పేట సొసైటీ చైర్మన్‌తో పాటు సిఇఓ నర్సింలును, సిబ్బందిని కూడ వారు అభినందించారు.

### మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో

## ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి : సిఐ

**హుస్నాబాద్ రూరల్, జూన్ 26,ప్రభాతవార్త :** మాదకద్రవ్యాలకు వ్యతి రేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని సిఐ కోండ్ర శ్రీనివాస్ అన్నారు. బుధవారం మారకద్రవ్యాల వ్యతిరేక దినో త్సవం సందర్భంగా పట్టణంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో విద్యా ర్థులు, ఆటో డ్రైవర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లా డుతూ మాదకద్రవ్యాల విక్రయాలు, సేవించే వారు ఎంతటివారైనా ఉపేక్షిం చేది లేదన్నారు. హుస్నాబాద్ సర్కిల్ పరిధిలో ఎవరైనా ఇలాంటి కార్య క్రమాలకు పాల్పడితే నేరుగా పోలీస్ స్టేషన్‌లో లేదా 100కు సమాచారం అందించవచ్చని చెప్పారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్, అక్కన్నపేట ఎస్ఐ తాండ్ర వివేక్, కోహెడ ఎస్ఐ సదువాల తిరుపతితో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### డ్రగ్స్‌రహిత సమాజానికి ప్రతిఒక్కరి సహకారం అవసరం : సిఐ

**జోగిపేట, జూన్ 26, ప్రభాతవార్త:** డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సిఐ అనిల్‌కుమార్, ఎస్ఐ అరున్‌కుమార్‌గౌడ్ అన్నారు. అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం జోగిపేటలో పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వ హించారు. పట్టణంలోని జోగినాథ చౌరస్తాలో విద్యార్థులతో మానవ హారాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలామంది యువకులు డ్రగ్స్‌కు అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. మత్తుపదార్థాలకు ఎవరూ అలవాటు పడొద్దని, వీటిని ఎవరైనా అమ్మితే తమ దృష్టికి తీసకురావాలని వారు కోరారు.

## హరీష్‌రావు రాజీనామా చేయాలి

### టిపిసిసి అధికార ప్రతినిధి రామచంద్రగౌడ్

**రామాయంపేట, జూన్ 26, ప్రభాతవార్త :** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు వెంటనే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్రగౌడ్ డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకొని రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో తీసుకునే నిర్ణయాన్ని 15 ఆగస్టు లోగా మాట ఇచ్చిన ప్రకారం కట్టుబడి రుణమాఫీ చేయడం జరుగుతుందని ఆయన గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ జిల్లా కన్వీనర్ విప్లవకు మార్, సుంకోజు దామోదర్ చారి, మేఘమాగారి శంకరయ్య, బైరం శంకర్, ఆశాది రాజు, కోనాపూర్ సొసైటీ డైరెక్టర్ సిద్దరాములు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

**గజ్వేల్, జూన్ 26 (ప్రభాతవార్త):** గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికలు వెంటనే నిర్వహించాలని రాష్ట్ర ఎంపిటిసిల ఫోరం కార్యనిర్వాహక అధ్యక్షుడు దేవి రవీందర్ డిమాండ్ చేశారు. బుధవారం గజ్వేల్ పట్టణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అధికారుల పాలనతో గ్రామాలు అస్తవ్యస్తంగా తయారవుతున్నాయని, గ్రామ సర్పంచ్‌లు లేకపోవడంతో అభివృద్ధి జరగడంలేదన్నారు. గ్రామాల్లో పాలన వ్యవస్థ గాడితప్పిందని, అధికారుల పాలనలో అన్నీ అవస్థలేనని, సర్పంచ్‌ల ఎన్నికలు నిర్వహించక పోవడంతో కేంద్రం నుంచి రావాల్సిన నిధులు నిలిచిపోతున్నాయన్నారు. గ్రామపంచాయతీలకు ఆరు నెలల నుండి నిధులు విడుదల చేయకపోవడం తో సపాయి కార్మికులకు జీతాలు రాక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.

### షుర్ ధడక్నేదో కాంపెయిన్ ప్రారంభించిన ఎవాస్

భారతదేశపు ప్రముఖ నిర్మాణ సామగ్రి కంపెనీ అయిన ఇన్ఫ్రా మార్కెట్ తన డైరెక్ట్-టు కన్స్యూమర్ బ్రాండ్ ద్వారా షుర్ ధడక్నేదో కంపెయిన్ ప్రారంభిం చినట్లు ప్రకటించింది. గృహిణులు వారి గృహాల మధ్య వేళ్లానుకున్న బలమై న సంబంధం సారాన్ని గురిస్తూ మనలాగే మన ఇళ్లు కూడా శ్వాసిస్తాయని జీవిస్తాయన్న వాస్తవాన్ని ఈ కాంపెయిన్ వేడుకచేస్తోంది.



ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో తరగతులను బహిష్కరిస్తున్న ఏబీవీపీ నాయకులు

## విజయవంతమైన ఏబీవీపీ బంద్

**ఆమనగల్లు, జూన్26, ప్రభాతవార్త:** విద్యారంగ సమస్యలను పట్టించు కోకుండా, కాలయాపనతో ఉద్దేశపూర్వకంగా విద్యాభివృద్ధిని కుంటు పడేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తీరును వెంటనే మార్చుకోవాలని ఏబీవీపీ నగర కార్యదర్శి పురుగుల శివ అన్నారు. ప్రైవేటుకు కొమ్ముకాస్తూ, ప్రభుత్వ పాఠశాలలను నిర్వర్యం చేసేందుకు కుట్రలు పన్నుతున్న రాష్ట్ర ప్రభుత్వంపై ఏబీవీపీ నిరంతరం పోరాడుతూనే ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఏబీవీపీ రాష్ట్రశాఖ పిలుపుమేరకు ఆమనగల్లు ఏబీవీపీ పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను వారు బంద్ చేయించారు. ప్రైవేటు పాఠశాలలు ఒకరోజు ముందుగానే సెలవు ప్రకటించగా, ప్రభుత్వ పాఠశాలల వద్దకు వెళ్ళి విద్యార్థులను బయటికి పంపించి తరగతులను బహిష్కరించారు. ఈసంధర్బంగా ఏబీవీపీ నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ఏబీవీపీకి అనుకూలంగా నినాదాలు చేశారు. విద్యార్థుల సమస్యలపై ఏబీవీపీ నిరంతరం పోరా డుతూనే ఉంటుందని ఏబీవీపీ శ్రేణులు అన్నారు. కార్యక్రమంలో రాష్ట్రనాయకులు గోరటి భరత్, లండం మల్లేశ్, నరేష్‌గౌడ్, శ్రీధర్, అంజీ, మల్లేశ్, శివచారీ, సుమన్‌నాయక్, బద్రునాయక్, సిద్ధూ, అంజీ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి ధర్మంతో ప్రజల మనస్సులు గెలవాలి





ఎస్సై బాల్‌రాంనాయక్‌ను సన్మానిస్తున్న సీఐ విజయ్‌కుమార్

**ఆమనగల్లు, జూన్26, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధరణమని, అంకితభావంతో వృత్తి ధర్మానికి పాటుపడితే ప్రజల హృదయాలల్లో స్థిరస్థాయిగా నిలిచిఉంటారని ఆమనగల్లు సీఐ ప్రమోద్‌కుమార్ అన్నారు. ఆమనగల్లు ఎస్సై బాల్‌రాంనాయక్ ఇక్కడి నుండి కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ కావడంతో ఆయన చేసిన సేవలకు గాను బుధవారం పోలీస్‌స్టేషన్ ఆవరణలో సన్మాన కార్య క్రమం నిర్వహించారు. స్థానిక సీఐ ప్రమోద్‌కుమార్, సిబ్బంది, ప్రజాప్ర తినిధులు, రాజకీయరంగ శ్రేణులు, ఇతరులు బాల్‌రాంనాయక్‌ను శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈసందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. సమాజశ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని ప్రతిఒక్కరూ నడుచుకోవాలని సీఐ అన్నారు. అందివచ్చిన అవకాశంతో ఉద్యోగులు సమాజంలో ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పోలీస్‌స్టేషన్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

### ఆమనగల్లు ఎస్సైగా శ్రీనివాసులు

**ఆమనగల్లు, జూన్26, ప్రభాతవార్త:** ఆమనగల్లు పోలీస్‌స్టేషన్ నూతన ఎస్సైగా శ్రీనివాసులు నియమితులయ్యారు. కేపిహెచ్‌బీ పోలీస్‌స్టే షన్‌లో నుండి ఆయన ఆమనగల్లుకు బదిలీపై వస్తున్నారు. ఇక్కడ పనిచేస్తున్న బాల్‌రాంనాయక్ కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ కావ డంతో ఆయన స్థానంలో శ్రీనివాసులు రానున్నారు. కాగా బాల్‌రాం నాయక్ దాదాపుగా ఏడాది పాటు ఎస్సైగా విధులుగా నిర్వర్తించారు. సమర్థవంతంగా పనిచేసి ప్రెండ్లీ పోలీస్‌గా ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందారు. నూతన ఎస్సైగా రానున్న శ్రీనివాసులు గురువారం పదవిబాధ్యతలు స్వీకరించనున్నట్లు సమాచారం.


## ఇసుకలారీ బోల్తా పడి దగ్ధం..డ్రైవర్‌కు గాయాలు



ఘట్‌కేసర్ వియూపిలో బోల్తా పడిన లారీని తొలగిస్తున్న దృశ్యం

**ఘట్‌కేసర్, జూన్ 26, ప్రభాతవార్త:** ఇసుకలారీ అదుపుతప్పి బోల్తా పడగా దగ్ధమైన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఏటూరు నాగారం నుంచి ఇసుకలోడ్‌తో హైదరా బాద్‌కు వస్తున్న లారీ (టిఎస్30టిఏ-7991) జాతీయ రహదారిపై అర్ధరాత్రి 1 గంటకు ఎదులాబాద్ రోడ్డు వద్దకు రాగానే టైర్ పోలిపోయి అదుపుతప్పి అండర్‌పాస్ రోడ్‌పై అడ్డంగా పడి దగ్ధం అయ్యింది. లారీ డ్రైవర్ వెంకట్‌రెడ్డి (43)కి ఎడమ కాలు, తోడ భాగం, తలచ కుడి భుజంకు గాయాలయ్యాయి. లారీ క్యాబిన్ పూర్తిగా కాలిపోగా టైర్లు, ఇంజిన్ కూడా పూర్తిగా దగ్ధం అయ్యింది. లారీ బాడి మొత్తం దెబ్బ తినగా పోలీసులు చేరుకొని డ్రైవర్‌ను బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. అర్ధరాత్రి నుంచి ఉదయం 8 గంటల వరకు ఎదులాబాద్ రోడ్డు వియూపిలో వాహనాల రాకపోకలను అనుమతించలేదు. క్రేన్ సహాయంతో లారీని తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్దరించారు. వంతెన సేఫ్టీ బోర్డర్ కూడా దెబ్బతినగా పోలీసులు పరిశీలించి జాతీయ రహదారుల అధికారులకు సమాచారం ఇచ్చారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఘట్‌కేసర్ ఎస్ఐ రామునాయక్ తెలిపారు.

### పేద కుటుంబానికి సన్‌రైజ్ ట్రస్ట్ ఆర్థిక సాయం



బాధితురాలికి ఆర్థికసాయం అందజేస్తున్న సన్‌రైస్ ట్రస్టు సభ్యులు

**ఘట్‌కేసర్, జూన్ 26, ప్రభాతవార్త:** అనారోగ్యంతో ఇబ్బందులు పడు తున్న పేద కుటుంబానికి సన్‌రైజ్ ట్రస్టు ద్వారా ఆర్థికసాయం అం దజేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌కాలనీలో బజ్జీలు అమ్ముతుండే పాపారావు మతిస్థిమితం లేక ఎర్రగడ్డ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతని వృద్ధ తల్లిదండ్రులు అనారోగ్యంతో పేదరికంలో మగ్గుతుండగా తండ్రి ఉప్పలపాటి బీమరాజు (74) పక్షవా తంతో ఎయిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొంది ప్రస్తుతం చిన్న పనులు చేసుకుంటూ కూతురు ఇంట్లో ఆశ్రయం పొందుతున్నాడు. వృద్ధురాలైన అతని తల్లి సత్యవతి అనారోగ్యంతో ఆసుపత్రి చుట్టూ తిరుగుతుంది. పేద కుటుంబం కావడంతో సన్‌రైజ్ ట్రస్టు సభ్యులు స్పందించి ట్రస్టు ద్వారా రూ.10,000లు చెక్కును అందజేశారు. ఈకార్యక్రమంలో సుందర్‌రావు, శ్రీకాంత్, ఐలయ్య, దేవానంద్, సోమయ్య, వీరారెడ్డి, మల్లయ్య, రామయ్య, బాలత్రిపురసుందరి తదితరులు పాల్గొన్నారు.